తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
29 జూలై 2026
పేజీలు : 8
Follow :




నాంపల్లి, జులై 28 (జనం సాక్షి)

**మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మణా పురం ఆవాసంలో డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మాణంలో ఉన్న లక్ష్మణపురం ప్రాజెక్టుల పనుల కోసం మంగళవారం అధికారులు పంట వేసి వున్న భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ ,సాగులో ఉన్న పంటలను ధ్వంసం చేయడం రైతులలో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ పూర్తిగా అమలు చేయకుండానే భూములు ఆక్రమించడం చట్ట విరుద్ధమని నిర్వాసితులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని చేస్తున్నారు.**

**ఎదురుచూపులతోనే పది ఏండ్లు గడిచిపోయాయి.**

ప్రభుత్వాలు మారినై,అధికారులు మారారు, ఎమ్మెల్యే లు మారారు కానీ లక్ష్మణపురం రైతుల బతుకులు మారలేదు,గత పది సంవత్సరాలుగా ఎదురుచూపులు తప్పలేదు,పది ఏండ్లుగా ఇదిగో.. అదిగో.. అంటూ ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంలో కాలయాపన చేస్తుంది అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూమికి ,ఇంటికి ,చెట్లకు అన్నిటికి విలువ చేసి రైతులకి డబ్బులు ఇచ్చి ఆదుకుంటాం అని చేయడంతోనే 4.15 లక్షలకు ఎకరం చొప్పున ఒప్పుకొని మా భూములు రిజిస్ట్రేషన్ చేసాము అని గుర్తు చేస్తున్నారు.ఆ రోజుకి 18 సంవత్సరాలు నిండిన 20 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అందలేదు అని రైతులు వాపోతూ ఇంకా అన్ని రోజులు ఈ ఎదురుచూపులు అంటూ ప్రశ్నిస్తున్నారు.

**అన్యాయంగా పంటలను ధ్వంసం చేస్తుతున్నారు.**

ప్రాజెక్టులో భూములు కోల్పోయిన గ్రామస్థులు కొందరు ఇప్పటికే నగర బాట పట్టారు,వున్న కొద్ది మంది ,వ్యవసాయమే ఆధారంగా బతికే వారు గ్రామంలోనే ఉంటూ అదే భూమిలో వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారు,వర్షాలు రావడంతో మెట్ట భూమిలో పత్తి పంట, బోర్ లు ఉన్నవారు వరి పంట సాగు చేసుకుంటున్న జీవన సాగిస్తునారు ఐతే గత రెండు రోజులుగా అధికారులు పోలీసుల బందోబస్తు తో పంటలను ధ్వంసం చేసి టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నరని రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు రైతులు ఎంత వేడుకున్న,కనికరించకుండా మట్టిని తరలిస్తున్నారు. మిగతా 7లో



7లో

**నల్గొండ, జూలై 28 (జనం సాక్షి):**
నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్యా యత్నం ఘటన కలకలం రేపింది. పాఠశాలలోని ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులు తనను నిత్యం వేధిస్తూ, తోటి విద్యార్థుల ఎదుట అవమానించడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించారని బాధిత విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ వేధింపులతో తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థి ఇంటికి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థి చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఘటనపై విద్యార్థి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఉపాధ్యాయులపై వచ్చిన ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కాలేదు. ఘటనపై విద్యాశాఖ అధికారులు, పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.






## విద్యార్థులు కష్టపడి చదవాలి

**కోదాడ జడ్పీహెచ్ఎస్, డబుల్ బెడ్రూం ఇండ్ల పరిశీలన**

**విద్యార్థులతో కలిసి ముచ్చటించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**కోదాడ(జనంసాక్షి):**
విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. మిగతా 2లో

### సమీకృత మండల కార్యాలయాల పనులు

## వేగవంతం చేయాలి

**నిర్ణీత గడువులోపు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి: కలెక్టర్ దివాకర టీఎస్**



**ఖమ్మం రూరల్, జూలై 28 (జనం సాక్షి):**
ప్రజలకు ప్రభుత్వ సేవలు ఒకేచోట అందేలా నిర్మిస్తున్న సమీకృత మండల కార్యాలయాల సముదాయం పనులను వేగవంతంగా మిగతా 7లో

## వరి సాగుకు బదులు ఆరుతడి పంటలే మేలు

**రైతుల తోటల్లో సొరకాయ, బీర, కీర దోస సాగు పరిశీలన**

**కోదాడ,( జనంసాక్షి):**
వర్షాభావ పరిస్థితులు మరియు ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాగునీటి కొరత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, కాబట్టి రైతులు సాంప్రదాయ వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ,



# తుది ఓటర్ జాబితా సవరణ ప్రక్రియకు అఖిలపక్ష నాయకుల అభిప్రాయ సేకరణ

**హాలియా జనంసాక్షి**

జూలై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా (రాఎఖీ) రూపొందించే అంశంపై అనుముల మండల ఎంఆర్వో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు తహశీల్దార్ చందర్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు, సూపర్వైజర్లు, బి.ఎల్.ఓలు సమావేశమయ?బిఎల్ఏలతో ఎనుమరేషన్ దరఖాస్తుల వివరాలను సరిగా పూరించకపోతే, ఆచరణలో ఉన్న బిఎల్ఓలకు అందజేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, లేకపోతే వారి ఓటరు గుర్తింపు రద్దు అయ్యే అవకాశముందని స్పష్టం చేశారు. సోషల్-పొలిటికల్ కోఆర్డినేషన్ ద్వారా ప్రతి పార్టీ నాయకులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సమన్వయంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ బూతులను ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని, అలాగే నివాసం అనుసరించి ఓటర్లు అదే బూతులో నమోదు చేయించి ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను వేరు వేరు బూతులలో పంపకూడదని ఆయన అనుముల మండల తహసిల్దార్ గారికి వివరించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే బూతులో ఉండేలా ఏర్పాట్లు చేయగలిగితే అందరికి వచ్చే ఇబ్బందులు తప్పుతాయని చైర్మన్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అనుముల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల రాంబాబు వడ్డే సతీష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు





## హాలియా మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలకు కృషి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా జూలై 28 (జనంసాక్షి)**

ఆలియా మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలకు కృషిచేస్తున్నట్టు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి తెలిపారు మంగళవారం ఎనిమిదో వార్డులో తాగునీటి సమస్యపై చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన చైర్మన్ మున్సిపల్ సిబ్బంది సహకారంతో. బోరు మరమ్మతులు చేపిచ్చి వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించారు వార్డు ప్రజలు చైర్మన్ అభినందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కష్టాల్లో రైతన్నలు ఏఈ ఇష్టారాజ్యం

**డిడిలు తీసి ఏళ్లు గడుస్తున్నా ఇవ్వని ట్రాన్స్‌ఫార్మర్లు**

**విధులకు గైర్హాజరు, ఫోన్ ఎత్తని విద్యుత్ ఏఈ**

**ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే ముట్టడి తప్పదు**

**పాలుట్ల బాబయ్య**



**మాడుగులపల్లి, జూలై 28 (జనంసాక్షి):** మండలంలో విద్యుత్ అధికారుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం వల్ల రైతాంగం తీవ్ర నష్టపోతోందని, కరెంట్ కష్టాలతో నరకం చూస్తోందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు ఈ సందర్భంగా బాబయ్య మాట్లాడుతూ రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు డిమాండ్ డ్రాఫ్టులు డి డి స్ చెల్లించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, వారికి కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ సామాగ్రిని అందుబాటు లోకి తీసుకురావడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు మాడుగులపల్లి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ ఇ ) తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మండలంలో వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు రైతులకు సక్రమంగా విద్యుత్ అందించాల్సింది పోయి, ఏఈ తనకిష్టమొచ్చినట్లు ఎల్‌సీలు (లైన్ క్లియర్ ) తీసుకుంటూ రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు కనీసం సమస్యలను విన్నవించుకుందామని రైతులు కార్యాలయానికి వెళ్తే ఏఈ ఆఫీసులో ఉండరని, ఫోన్ చేసినా ఎత్తే సంస్కారం లేకపోవడం శోచనీయమన్నారు తనకు నచ్చినట్లు వ్యవహరిస్తూ రైతుల పొలాలను ఎండబెడుతున్న సదరు ఏఈపై ఉన్నతాధికారులు తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు రైతులకు కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మంజూరు చేసి విద్యుత్ కష్టాల నుంచి గట్టెక్కించకపోతే రైతులతో కలిసి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో సర్పంచులు సంద్రాల నాగరాజు, పెద్ది కృపాకర్, నాగరాజు, రాయరపు ఉమావెంకన్న, పార్వతి చంటి, ప్రసన్నరాబర్ట్, బూర సరిత రమేష్, పగిళ్ల సైదులు, మాజీ డైరెక్టర్ కాసిం, తవిటి సైదులు, జగన్ తదితరులు పాల్గొన్నారు.



## రైతునేస్తం 100 వ ఎపిసోడ్ కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చింతలపాలెం రైతు వేదిక నందు రైతు నేస్తం 100 వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి చింతలపాలెం తహసిల్దార్ రామ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వాతావ రణ మార్పుల నేపథ్యంలో రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించి, పంటల వైవిధ్యీకరణ ద్వారా నష్టాలను తగ్గించుకోవాలని సూచించారు. మండ ల వ్యవసాయాధికారి శశాంక్ మాట్లాడు తూ ఎల్‌నినో ప్రభావం మరియు ప్రత్యామ్నాయ (కాంటింజెన్సీ) పంటల ప్రణాళికపై రైతు లకు అవగాహన కల్పించారు. తక్కువ వర్షపాతం పరిస్థి తుల్లో వరికి బదులుగా కంది,మొక్కజొ న్న,ఆయిల్‌పామ్ వంటి పంటలను సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనా లను వివరించారు. కార్యక్రమ ప్రాంగణం లో కంది,మిరప,కూరగాయల పంటల విత్తనాల ప్రదర్శన మరియు నానో యూరియా నానో డిఏపీ స్టాళ్లను ఏర్పా టు చేసి రైతులకు వాటి విశేషాలు,సాగు పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రామకృష్ణారెడ్డి,మండల వ్యవసాయ అధికారి శశాంక్,వ్యవసా య విస్తరణ అధికారులు భవన్,దుర్గ భవాని వివిధ గ్రామాల రైతులు,వ్యవ సాయ ఇన్‌పుట్ డీలర్లు పాల్గొనటం జరిగింది.




## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

**నాంపల్లి, జూలై 28 (జనం సాక్షి):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నూతన పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీరుపారి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. నాంపల్లి మండల ఏఐవైఎఫ్ 16వ మహాసభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా చెన్నోజు వెంకటాచారి, అధ్యక్షుడిగా వంగూరి సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వరి సాగుకు బదులు ఆరుతడి పంటలే మేలు

ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. నడిగూడెంలో నిర్వహించిన 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఆయన గ్రామానికి చెందిన రైతులు దున్న రవి, రమణ తమ పొలాల్లో సాగు చేసిన సొరకాయ, బీరకాయ, కీర దోసకాయ తోటలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి సాధిస్తున్న రైతు నైపుణ్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు.?వరి సాగుకు నీటి వినియోగం ఎక్కువ ?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక ఎకరం వరి సాగుకు ఏకంగా45 నుంచి 55 లక్షల లీటర్ల నీరు అవసరమవుతుందని, అదే పత్తికి 25 లక్షలలీటర్లు, ఇతర ఆరుతడి పంటలకు ఇంకా తక్కువ నీరు సరిపోతుందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగర్ కాలువల ద్వారా సాగునీరు రావడం కష్టమని, ఉన్న అరకొర నీటితో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడమే శ్రేయస్కరమని స్పష్టం చేశారు.?కూరగాయలు, ఆయిల్ పామ్ సాగుతో స్థిరమైన ఆదాయం?రైతులకు నిలకడైన ఆదాయం అందించేందుకు కూరగాయల సాగు, ఆయిల్ పామ్ తోటలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి తహసిల్దార్ మంగ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎడిఎ జ్ఞానేశ్వరి, ప్రశాంతి, ఎంఏవో మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకలకు ముస్తాబైన సాయి మందిరం

**హాలియా జనంసాక్షి జూలై 28**



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తేలపోలు శేఖర్ సక్రు నాయక్ శివకుమార్ తెలిపారు ఆలయ అర్చకుడు మనోజ్ పాండే ఆధ్వర్యంలోఉదయం కాగడ హారతి 108 కళాశాలతో బాబాకు అభిషేకం ఇది పుష్పాలతో బాబా అలంకరణ. ధూని పూజ మధ్యాహ్నం మహా అన్నదాన ప్రసాద్ వితరణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు సకాలంలో స్వామివారి సందర్శించి ప్రసాదాలు స్వీకరించగలరని తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

**వలిగొండ, జూలై 28 (జనంసాక్షి)**

మండలంలోని వెళ్వర్తి రైతు వేదిక లో రైతులకు ప్రస్తుత ఎలినో వాతావరణ ప్రభావంతో జూలై నెలలో కూరవాల్సిన వర్షం కంటే 55% లోటు నమోదు అయ్యిందని , నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి పంటకు బదులు లాభదాయకంగా ఉన్న ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి సూచించారు. ఎలినో ప్రభావం వల్ల వర్షాలు లేనందున భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉన్నందున రైతులు వరి వేసి నష్టపోవద్దని, వరికి బదులు కందులు , పేసర్లు , కూరగాయలు , మరియు ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మొగిలిపాక సర్పంచ్ జడిగే బుచ్చయ్య , ఏ ఈ ఓ దయాకర్ , ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ , రైతులు పాల్గొన్నారు.





## విజ్ఞాన్స్‌లో ఘనంగా డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన వేడుకలు



భూదాన్ పోచంపల్లి, జూలై 28 (జనం సాక్షి): యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వం, కవిత్వం, వ్యాసరచన, పెయింటింగ్, క్విజ్, మాక్ అసెంబ్లీతో పాటు టగ్ ఆఫ్ వార్, టెన్నికాయిట్, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, పుస్తకాల పంపిణీ, అన్నదాన కార్యక్రమం, 'మెడికవర్' సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు మాట్లాడుతూ యువతలో విద్యతో పాటు సామాజిక బాధ్యత, మానవతా విలువలు పెంపొందినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత విజయాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యార్థులు సమగ్రంగా ఎదగాలనే డాక్టర్ లావు రత్తయ్య ఆశయాలను విజ్ఞాన్ విద్యాసంస్థల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సీఈవో బోయపాటి శ్రవణ్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

భూదాన్ పోచంపల్లి, జూలై 28 (జనంసాక్షి): ప్రభుత్వ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి బి. సురేష్ అధ్యక్షతన, క్లస్టర్ ప్రత్యేకాధికారి చిలుకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాబోయే ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతో పాటు వీబీ జీ రామ్ జీ పథకం కింద జరుగుతున్న పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. విజయ, తహసీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హ్యాండ్లూమ్ ఏడీని కలిసిన నూతన కార్యవర్గం



భూదాన్ పోచంపల్లి, జూలై 28 (జనంసాక్షి): యాదాద్రి భువనగిరి జిల్లా హ్యాండ్లూమ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌ను వెంకటరమణ సిల్క్ చేనేత ఉత్పత్తి మరియు విక్రయ సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు చింతకింది రమేష్, కార్యదర్శి సుంకి సుదర్శన్, ఉపాధ్యక్షుడు గుద్దేటి నరసింహ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని అధికారికి పరిచయం చేశారు. అనంతరం చేనేత రంగ అభివృద్ధి, సంఘ కార్యకలాపాలు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కొండ వెంకటేష్, సుంకి సాంబయ్య, గణపురం వెంకటేష్, సామల వెంకటేష్, బింగి రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. వారితో కలిసి బెంచీపై కూర్చుని పాఠ్యాంశాల గురించి అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**డబుల్ బెడ్రూం ఇండ్ల తనిఖీ**

**అనంతరం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్** లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ సంతోష్ కిరణ్, హౌసింగ్ ఏఈ జెఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు హాజరు కావాలి

సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేట జిల్లాలోని 67 అంగన్వాడీ టీచర్లు, 64 అంగన్వాడీ హెల్పర్లు పోస్టులకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నేటి నుండి ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా ఒరిజినల్ ధ్రువపత్రాలు, రెండు సెట్ల జిరాక్స్ లతో సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాలలో ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలని జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వైద్యం కొరకు లబ్దిదారుడికి ఎల్ వో సి అందించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



నాంపల్లి,జూలై 28 (జనం సాక్షి) నిరుపేద కుటుంబం లో ఇంటి పెద్ద అనారోగ్యం పాలై, హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవడానికి స్థోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ఒక వరంలా మారింది అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు మండలంలోని రేవెల్లి గ్రామానికి చెందిన వంగూరి చిన్న వెంకటయ్య అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్, హైదరాబాద్ నందు వైద్యం చేయించుకుంటు, వైద్య ఖర్చుల కొరకు ఇబ్బందులు పడుతూ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని కలువగా సీఎం సహాయ నిధి నుండి 1,50,000/- ( ఒక లక్ష యాభై వేల రూపాయలు) విలువ గల ఎల్ వో సి లెటర్ ను మంజూరు చేయించి లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కి కృతజ్ఞతలు తెలిపారు.

## జలసిరి కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి : డిఆర్డిఏ పీడీ సన్యాసయ్య

నూతనకల్ జూలై28( జనంసాక్షి) మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎల్ నీనో ప్రభావంతో కరువు పరిస్థితులు వచ్చిన వేళ భూగర్భ జలాలను కాపాడడం కోసం జలసిరి కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మండలం లోని అధికారులు, సర్పంచులకు జలసిరి కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ పిడి సన్యాసయ్య హాజరై మాట్లాడారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగంటి పోతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉన్నదని, వి బి జి రామ్ జి పథకంలో ఇంకుడు కుంట,ఊట కుంట,పంట కుంటలు, బోర్ రీఛార్జ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టి భూగర్భ జలాలను పెంచాలని వారు అన్నారు. ఏఎంసీ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎక్కువ నీటి వినియోగంతో పండే పంటలను తగ్గించి ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు ప్రభుత్వం అందిస్తున్న ఆరుతడి పంట విత్తనాలను సద్వి నియోగిం చుకోవాలని వారు అన్నారు. గ్రామాలలో



సర్పంచ్లు,పంచాయతీ కార్యదర్శులు భూగర్భ జలాల ను పెంచే కార్యక్రమాల గురించి గ్రామ సభలు పెట్టి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి భారతి అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి,ఎంపీడీవో సునీత, తహసిల్దార్ శ్రీనివాస రావు ఎంపీఓ హరిసింగ్ సర్పంచ్ లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కంటి హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జనంసాక్షి

# నీటి సంరక్షణతోనే భూగర్భ జలాల పెరుగుదల

○మాడ్గులపల్లిలో తెలంగాణ జలసిరి వీబీజీ రామ్‌జీ సమీక్షా సమావేశం
○ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, పొలానికి పంటకుంట, ఊరికి ఊటకుంట నిర్మించాలి
○మండల ప్రత్యేక అధికారి శ్రీమతి సాహితి



**మాడ్గులపల్లి, జూలై 28 (జనంసాక్షి):** భూగర్భ జలమట్టాలను పెంపొందించడమే ధ్యేయంగా మండలంలో తెలంగాణ జలసిరి, జల సంచయ్ జన్ భాగీదారి, వీబీజీ రామ్‌జీ పథకాల ద్వారా నీటి సంరక్షణ చర్యలు వేగవంతం చేస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి సాహితి తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మాడ్గులపల్లి మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి ఊరికి ఊటకుంట అనే నినాదంతో మండలంలోని అన్ని గ్రామాలలో వీబీజీ రామ్‌జీ మరియు జలసిరి పథకం ద్వారా నీటి సంరక్షణ నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నట్లు చెప్పారు గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందంజ వేయాలని, ప్రజలను ఈ భాగస్వామ్య కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జి.వంశీధర్, మండల పంచాయతీ అధికారి (ఎంపీ ఓ ) టి.సంగీత, పంచాయతీరాజ్ ఏ ఇ మధు, ఆర్డబ్ల్యూ ఎస్ ఏ ఇ ప్రసాద్, ఏపీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం మధు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సైదిరెడ్డి,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ బహుకరణ

**తుర్కపల్లి ,జూలై 28 (జనంసాక్షి)** తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మూడవ వార్డు సభ్యులు రాగుల మహేశ్వరి మల్లేష్, జంగా విజయ్ లు స్మార్ట్ టీవీ ని బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ స్మార్ట్ టీవీ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించే అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యాభివృద్ధికి అందించిన ఈ సహాయం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు .ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



## మాధవరెడ్డి చౌరస్తాలో స్ట్రీట్ లైట్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

### మున్సిపల్ కమిషనర్‌కు ఎంసీపీ యూత్ అసోసియేషన్ వినతి

**భూదాన్ పోచంపల్లి, జూలై 27 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని మాధవరెడ్డి చౌరస్తాలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని కోరుతూ ఎంసీపీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ డి. అంజన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. చౌరస్తాలో సరిపడా వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చీకటి కారణంగా ప్రమాదాల ముప్పు పెరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు రోడ్డు దాటే సమయంలో భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. చౌరస్తా వద్ద వైన్స్ షాపు ఉండటంతో వాహనాల రద్దీ పెరగడంతో పాటు మద్యం మత్తులో కొందరు అతివేగంగా వాహనాలు నడపడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. దీంతో పాదచారులు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం, పనిచేయని వీధి దీపాలను మరమ్మతు చేయడం, పాఠశాలలు, మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పం హరీశ్, ప్రధాన కార్యదర్శి వంగూరి సురేష్, కోశాధికారి ఇంజమూరి సాయినాథ్, సభ్యులు భాను చారి, అరుణ్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు



**తుర్కపల్లి ,జూలై 28 (జనంసాక్షి)** తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వ్యవసాయ అధికారిని ఉమ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాభావం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని మెట్ట పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు . రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులు స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వర్షాధార పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించవచ్చని అన్నారు. మండలంలో సాధారణ వర్ష పాతం కంటే చాలా తక్కువ వర్షపాతం ఉన్నందున రైతులు వరి సాగు తగ్గిస్తే వచ్చే వేసవి కాలానికి నీటి ఎద్దడిని ఎదుర్కోగలమని అన్నారు. వర్షాభావ పరి స్థితుల వలన రైతులు సల్ఫర్ కాలికంగా ఉండే కందులు మినుములు కూరగాయలు వేయాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని సకాలంలో విత్తనాలు పొందడం తో పాటు వ్యవసాయ అధికారుల సూచనలు పాటి స్తూ పంటల సాగు చేపట్టాలని కోరారు.ఈ కార్య క్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ పని గట్ల సుదర్శన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సోమోల వెంకటేశం, కర్రే మాధవి కరుణాకర్ గౌడ్, కవితా శ్రీనివాస్, సుధాకర్, సంతోష్ రెడ్డి, భూక్య రాజారాం నాయక్ ,పిఏసిఎస్ డైరెక్టర్ జాగిల్లపురం సత్తయ్య ,వ్యవసాయ విస్తరణ అధికారులు పృథ్వి, ఉమారాణి, జెస్సీ, కావ్య, ఉద్యాన విస్తరణ అధికారి యాదగిరి, పిఏసిఎస్ సీఈఓ నారా రమేష్, రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ బట్టల వర్తక, మెన్స్‌వేర్ సంఘం మండల అధ్యక్షుడిగా దోర్నాల బాలరాజు



**భూదాన్ పోచంపల్లి, జూలై 28 (జనంసాక్షి):** పురపాలక కేంద్రంలోని టై అండ్ డై ఫంక్షన్ హాల్‌లో మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహ బట్టల వర్తక, మెన్స్‌వేర్ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన మండల కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మక్తల కృష్ణ, మండల అధ్యక్షుడిగా దోర్నాల బాలరాజు, ఉపాధ్యక్షులుగా పి. ప్రవీణ్, రావుల సురేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఎస్. శేఖర్, కోశాధికారిగా కందగట్ల ధనంజయను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా దోర్నాల సంతోష్, భువనగిరి సాగర్, వంగూరి విజయ, జిట్టల భాను, రుద్ర బాలసుబ్రహ్మణ్యం, గర్దాసు ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, గంజి గోపాల్, విద్యాసాగర్, కె. సునితలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘం అభివృద్ధి, బట్టల వ్యాపారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

## మాడుగులపల్లి నూతన ఎస్ఐ సురేష్‌కు బిఆర్ఎస్ నాయకుల ఘన సన్మానం

**మాడుగులపల్లి జూన్ 28 (జనం సాక్షి):** మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌ను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య నేతృత్వంలో పార్టీ సర్పంచులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పాలుట్ల బాబయ్య మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎస్ఐ నిష్పక్షపాతంగా కృషి చేయాలని కోరారు పోలీస్ శాఖకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు రాయారపు ఉమా, ఊర ప్రసన్న, పార్వతి, సరిత, నాగరాజు, కృపాకర్, శ్రీను, సైదులు, కాసిం, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



## రాములోరి బంగారు, వెండి ఆభరణాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు

**భద్రాచలం జూలై 28 (జనంసాక్షి)** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి బంగారు, వెండి ఆభరణాలను, పలు విగ్రహాలను ప్రత్యేక బందోబస్తు మధ్య మంగళవారం ధ్యాన మందిరంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు తరలించారు. రామాలయంలో మ్యూజియంలో భద్రపరిచిన పురాతన నగలు, ఇతర ఆభరణాలను ప్రత్యేక బాక్సుల్లో పెట్టి స్ట్రాంగ్‌ంకు బందోబస్తు నడుమ తరలించారు.

## మోటకొండూరులో ఘనంగా ప్రవాస యోజన కార్యక్రమం

### ఓటరు జాబితాలపై క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించిన నాయకులు



**మోటకొండూరు, జూలై 28( జనంసాక్షి):** మోటకొండూరు మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రవాస యోజన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వారు పోలింగ్ కేంద్రాల స్థాయి అధికారులు, పోలింగ్ కేంద్ర స్థాయి సహాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి, క్షేత్ర స్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా ఓటర్ల నమోదు, తొలగింపు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష జరిపారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జోరుక ఎల్లేష్, చిర్రా రవీందర్, గాజుల బాలరాజు గౌడ్, పల్ల జితేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పాశం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్, మండల ఉపాధ్యక్షురాలు చాడ రజిత, మండల కార్యదర్శులు పేరబోయిన నరేష్, సీసా సత్యనారాయణ గౌడ్, కోశాధికారి సుల్తాన్ మహేందర్ పాల్గొన్నారు. అలాగే స్థానిక కేంద్రాల బాధ్యులు రేగు మల్లేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తొడిగల రవీందర్ రెడ్డి, నాయకులు భూమండ్ల మురళి, గన్న యుగంధర్, పోలింగ్ కేంద్రాల అధ్యక్షులు రేగు ఉపేందర్, రేగు నాగరాజు, సొప్పరి సాయి, నుచ్చు క్రాంతికుమార్, చాడ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణతోనే భూగర్భ జలాల పెరుగుదల

○మాద్గులపల్లిలో తెలంగాణ జలసిరి వీబీజీ రామ్‌జీ సమీక్షా సమావేశం

○ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, పొలానికి పంటకుంట, ఊరికి ఊటకుంట నిర్మించాలి

○మండల ప్రత్యేక అధికారి శ్రీమతి సాహితి



**మాడ్గులపల్లి, జూలై 28(జనం సాక్షి ):**
భూగర్భ జలమట్టాలను పెంపొందించడమే ధ్యేయంగా మండలంలో తెలంగాణ జలసిరి, జల సంచయ్ జన్ భాగీదారి, వీబీజీ రామ్‌జీ పథకాల ద్వారా నీటి సంరక్షణ చర్యలు వేగవంతం చేస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి సాహితి తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మాడ్గులపల్లి మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి ఊరికి ఊటకుంట అనే నినాదంతో మండలంలోని అన్ని గ్రామాలలో వీబీజీ రామ్‌జీ మరియు జలసిరి పథకం ద్వారా నీటి సంరక్షణ నిర్మాణాలను యుద్ధపాతిపదికన చేపడుతున్నట్లు చెప్పారు గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందంజ వేయాలని, ప్రజలను ఈ భాగస్వామ్య కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జి.వంశీధర్, మండల పంచాయతీ అధికారి (ఎంపీ ఓ ) టి.సంగీత, పంచాయతీరాజ్ ఏ ఇ మధు, ఆర్డబ్ల్యూ ఎస్ ఏ ఇ ప్రసాద్, ఏపీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం మధు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సైదిరెడ్డి,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# సర్ వేగవంతం చేయాలి

○100% పూర్తి చేసిన బిఎల్ఓలు, బిఎల్ఏలకు తహసీల్దార్ సరోజ పావని అభినందనలు

○మిగిలిన గ్రామాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం

**మడుగులపల్లి, జులై 28(జనంసాక్షి):**
సర్ ప్రోగ్రామ్‌ను మండల వ్యాప్తంగా విజయవంతం చేయడానికి అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని స్థానిక తహసీల్దార్ సరోజ పావని పిలుపునిచ్చారు.చాలా గ్రామాల్లో సర్ కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతంగా పూర్తి చేసిన బిఎల్ఓలు (ఃబూ), బిఎల్ఏల (ఃబం) పనితీరును ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు అనంతరం మండలంలో ఇంకా సర్ ప్రక్రియ 100 శాతం పూర్తి కాని గ్రామాల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు మిగిలి ఉన్న గ్రామాల బిఎల్ఓలు కూడా ఏమాత్రం అలసత్వం వహించకుండా, పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు క్షేత్రస్థాయిలో బిఎల్ఓలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు తమవంతు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, శ్యామ్, జిపిఓలు పెద్దవం శ్రీనివాస్, ప్రశాంత్, వెంకన్న, ఇసాక్, సతీష్ పాటు పలువురు బిఎల్ఓలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మారుతీ సదనంలో దమ్మక్క సేవ యాత్ర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు..

**భద్రాచలం జూలై 29 (జనంసాక్షి):**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నేడు దమ్మక్క సేవయాత్ర ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు. 2014లో అప్పటి స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్ వినోద్‌కుమార్ అగర్వాల్ ప్రవేశపెట్టిన ఈ సంప్రదాయాన్ని పుష్కర కాలంగా దేవస్థానం వారు కొనసాగిస్తూ వస్తున్నారు. ప్రతి ఏటా ఆషాడ పూర్ణిమ రోజున దమ్మక్క సేవ యాత్ర నిర్వహిస్తున్న క్రమంలో ఈ ఏడాది రామాలయ విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతున్నందున ఆలయంలో కాకుండా దేవస్థానం సత్రాల్లో ఒకటైన మారుతి సదనంలో సంప్రదాయబద్దంగా నిర్వహించేందుకు దేవస్థానం తరపున ఏర్పాట్లు చేసినట్లు ఈవో కె.దామోదర్‌రావు తెలిపారు.దమ్మక్క సేవా యాత్రలో పాల్గొనాలని ఇప్పటికే దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు భద్రాచలం ఎమ్మె ల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీర య్య, ఐటీడీఏ పీఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, సర్పంచ్ పూనెం కృష్ణ తదితరులను ఆహ్వానించారు.



## ఆగస్టు 23న సిపిస్ రద్దు కొరకు చలో హైదరాబాద్

**అల్లపల్లి జులై 28( జనం సాక్షి )**
మండల కేంద్రంలోని మర్కోడు జిల్లా పరిషత్ పాఠశాలలో (టి ఎస్ పి ఎస్ ఈ యు)ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మర్కోడు జిల్లా పరిషత్ కాంప్లెక్స్ హెచ్ ఎమ్ బాబూలాల్ మాట్లాడుతూ 2004 నుంచి నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం వల్ల రిటైర్డ్ అయిన తరువాత వారికీ వచ్చే పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ కంటే తక్కువ గా ఉండటం తో పాటు ఉద్యోగులు ముసలి తనం లో కూలి చేసుకొని బ్రతికే దుస్థితి వచ్చిందని తెలిపారు ఇప్పుడైనా ప్రభుత్వం మా మీద దయ ఉంచి సీపీస్ విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు ఈ నెల 11న భద్రాచలం నుంచి ప్రారంభం అయిన జనజాగరణ బస్సు ర్యాలీ అన్ని నియోజకవర్గం లోని శాసనసభ్యుల కు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రచారం లో వరంగల్ వేదిక పై సిపిఎస్ రద్దు చేస్తామని మాట ఇచ్చి వారి మ్యానిఫాస్టలో పెట్టిన కారణం గా సిపిఎస్ రద్దు నిర్ణయం తీసుకోవలసినదని విన్నవిస్తూ 33 జిల్లా ల గుండా జరిగే ఈ ర్యాలీ ఆగష్టు 23 న చలో హైదరాబాద్ కార్యక్రమం తీసుకోని సిపిఎస్ బాధితులు అందరు పాల్గొని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటూ గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం రామకృష్ణ,రమేష్,చందరావు,చిన్నేశ్వరావు,హథీరాం,లక్ష్మణ్ మండలం లోని ఉద్యోగ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ అంశంపై జిల్లాస్థాయి 8 రకాల పోటీలు

**భద్రాచలం జూలై 28 (జనంసాక్షి)**
భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ అనే అంశంపై జిల్లాస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సర్వీసుల అధికారి ఎం.వెంకట్, రాంబాబులు తెలిపారు. ఈ పోటీలలో 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, ఈ కార్యక్రమంలో కవిత్వం, స్లోగన్ రైటింగ్, ఉపన్యాస పోటీలు, గ్రూప్ డాన్స్. గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిల్మ్ లేదా రీల్, సిట్ వంటి మొత్తం 8 విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విజేతలకు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని చెప్పారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు జూలై 31న ఉదయం 9:45 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో నేరుగా హాజరై తమ పేర్లను నమోదు చేసుకొని పోటీలలో పాల్గొనాలని కోరారు.

## 27 బూత్‌ల ప్రతినిధులతో కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

**చంద్రుగొండ, జులై 28 (జనం సాక్షి):**
చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లమోతు రమణ గారి ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ సమన్వయకర్త గోపిశెట్టి రాఘవేందర్ గారు 27 బూత్‌ల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బూత్‌ల వారీగా ఓటర్ల వివరాలను సమీక్షించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాల్సిన విధివిధానాలపై సమగ్రంగా చర్చించారు. బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, చర్ల దుర్గాప్రసాద్, భద్రాద్రి జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, మండల సమన్వయకర్త దిలీప్, మహిళా మండల అధ్యక్షురాలు కృష్ణవేణి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్, సర్పంచులు, బూత్‌ల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి

○చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడాలి

○బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ

○ఘనంగా బీసీ హక్కుల సాధన సమితి మండల మహాసభ



**మోటకొండూరు, జూలై 28(జనం సాక్షి)**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, వెంటనే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ డిమాండ్ చేశారు. మోటకొండూరులో మంగళవారం బీసీ హక్కుల సాధన సమితి మండల 2వ మహాసభ పాలేటి బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. దేశ జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం దారుణమన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వాలు, బీసీల పట్ల మాత్రం వివక్ష చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో రిజర్వేషన్లు, బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తివేత కోసం బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

**నూతన కమిటీ ఎన్నిక ...**
ఈ మహాసభలో బీసీ హక్కుల సాధన సమితి మోటకొండూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఆలేటి బాలరాజు ,వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల శ్రీనివాస్ ,గౌరవాధ్యక్షులు గాదగాని మాణిక్యం ,ఉపాధ్యక్షులు కొత్తపేట చంద్రయ్య, గిరబోయిన సుదర్శన్ ,ప్రధాన కార్యదర్శి పసుల నరసింహ,సహాయ కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, సిద్దుల కుమారస్వామి ,కోశాధికారి జివిలీకపల్లి గణేష్ ,ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు పెరబోయిన బంగారు యాదవ్, నాయకులు బొడిగ సుదర్శన్, గణేష్, పాండు, వస్పర్ బీరయ్య, రేగు యాదయ్య, సుదగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

● వజ్ర రైస్ మిల్లులో ఎలాంటి అక్రమాలు జరగలేదు ● టీఆర్పీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య



సూర్యాపేట(జనంసాక్షి): టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న వజ్ర రైస్ మిల్లులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, వస్తున్న ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఆర్పీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం బియ్యం సరఫరాను వజ్ర రైస్ మిల్లు క్రమం తప్పకుండా చేస్తుందని తెలిపారు.వట్టె జానయ్య యాదవ్‌పై వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, రాజకీయంగా ఆయనను బలహీనపరచాలనే ఉద్దేశంతోనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో గోదాముల కొరత కారణంగా మిల్లర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యానికి ప్రారంభంలో మంచి ధర లభించినప్పటికీ అనంతరం ధర తగ్గడంతో రైతులు నష్టపోయారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, వాటిని ఏయే మిల్లులకు కేటాయించిందనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వాస్తవాలు వెలుగులోకి రాకముందే ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.ప్రభుత్వం పారదర్శకంగా విచారణ నిర్వహించి, నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.వట్టె జానయ్య యాదవ్ పై జరుగుతున్న దాడిని రాష్ట్ర వ్యాప్తంగా టీఆర్పీ ఖండిస్తుందని,ఎక్కడికక్కడ ప్రభుత్వ అధికారులకు విన్నవించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, ఆత్మకూర్(ఎస్) మండల అధ్యక్షులు బొల్లె సైదులు, యువజన విభాగ అధ్యక్షులు కోల కరుణాకర్, నాయకులు నెచర్ల మధు ప్రజాపతి, సట్టు నాగయ్య, కాంటేకార్ రఘు మోహన్, లింగాల సైదులు, ఛాంప్లా, దీపమాల , రాజు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణపురం భూమిర్వాసితుల మీద అలసత్వమేల..

## ఏండ్లు గడుస్తున్న.. పరిహారం ఎక్కడ

**ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇచ్చిన తరువాతనే ఖాళీ చేస్తాము.**

ముందుగా చెప్పినట్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్, ప్లాట్స్ కేటాయింపు, పునరావాసం కల్పించిన తర్వాతనే భూములను, గ్రామాన్ని ఖాళీ చేస్తాము అని,అప్పటి వరకు మా జీవన ఆధారం అయిన పంటలను నాశనం చేయొద్దు అని వేడుకున్న అధికారులు పోలీసుల బందోబస్తు తో బలవంతంగా పంటలను నాశనం చేసి, మట్టిని తరలిస్తున్నారని రైతులు వాపోతున్నారు. మాకు రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ,పునరావాసం కల్పించే వరకు,భూమిని, గ్రామాని విడిచేది లేదని,పనులు నడవనిచ్చేది లేదని రైతులు ప్రభుత్వానీ హెచ్చరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రావలసిన ప్యాకేజీలు ఇచ్చి రైతులకు న్యాయం చేసి పనులను చేసుకోవాలి అని గ్రామస్థులు ప్రభుత్వంనీ కోరుతున్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్..**




భద్రాచలం జూలై 28 (జనంసాక్షి) పర్యావరణాన్ని మరియు మనకు ప్రాణవాయువును అందించే మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటే మనకు ఎటువంటి రోగాలు రుగ్మతలు దరిచేరవని భద్రాచలం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్, ఎకోక్లబ్, యాంటీ డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని దృష్టిలో పెట్టుకొని మనకు ప్రాణవాయువు అందించడమే కాకుండా చల్లటి నీడను ఇచ్చి కాసేపు సెద తీరడానికి చెట్లు ఎంతో ఉపకరిస్తాయని అందుకు ప్రతి ఒక్కరూ ముఖ్యమైన సందర్భాలలో కాకుండా మన ఇంటిలో జరిగే పుట్టినరోజు మరియు పెళ్లిరోజు వేడుకలలో తప్పనిసరిగా ప్రజలకు పనికివచ్చే మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హవీలా, ఎన్ఎస్ఎస్ పీవోలు డాక్టర్ కిరణ్ కుమార్, బి .సుధాకర్ రావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటలతోనే లాభాలు

**ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు**

**జలసిరి కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలి**

**మోటకొండూరు రైతు వేదికలో అధికారుల విస్తృత స్థాయి సమీక్ష**

మోటకొండూరు, జూలై 28 (జనంసాక్షి): వర్షాభావ పరిస్థితులను అధిగమించి రైతులు నష్టపోకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు అవసరమని అధికారులు స్పష్టం చేశారు. మోటకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, మరియు జలసిరి కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో, మండల ప్రత్యేకాధికారి అధ్యక్షతన సుదీర్ఘంగా కొనసాగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు సాంప్రదాయ పంటల పైనే ఆధారపడకుండా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత ఆధారంగా సరైన లాభదాయకమైన పంటలను ఎంచుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'జలసిరి' కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా విస్తృతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో స్థానిక ఎంపీడీఓ, మండల పరిధిలోని సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహాన్ని సందర్శించిన దేవి మానస

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 28 ( జనం సాక్షి )**

ఖమ్మం జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి పి. దేవి మానస. మంగళవారం నాడు జిల్లా శిశుగృహాన్ని సందర్శించి అక్కడ పిల్లలకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించి వారి విద్య, ఆరోగ్యం, ఆహారం, నివాసం, పరిశుభ్రత, వైద్య సదుపాయాలు, భద్రత తదితర అంశాలపై ఆరా తీశారు.శిశుగృహ నిర్వాహకులతో మాట్లాడిన కార్యదర్శి, పిల్లల సమగ్ర వికాసానికి విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక పఠనం, చిత్రలేఖనం, సంగీతం వంటి వినోదాత్మక మరియు సృజనాత్మక కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక నైపుణ్యాలు పెంపొందేలా అనుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.అదేవిధంగా ప్రతి చిన్నారికి ప్రేమాభిమానాలతో కూడిన సంరక్షణ అందించడంతో పాటు, వారి హక్కులను పరిరక్షిస్తూ బాలల సంక్షేమానికి సంబంధించిన అన్ని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.



# ఘనంగా ప్రపంచ హెపటైటిస్ దినోత్సవంఖమ్మం

కార్పొరేషన్, జూలై 28 (జనం సాక్షి): ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఆర్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెపటైటిస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెపటైటిస్‌కు కారణమయ్యే సూక్ష్మజీవులు, వాటి స్వరూపం, స్వభావం, వ్యాప్తి విధానాల గురించి వివరించారు. కలుషిత నీరు, ఆహారం తదితర కారణాల వల్ల హెపటైటిస్ వ్యాప్తి చెందే అవకాశాలపై విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు. వేగవంతమైన ప్రస్తుత జీవన విధానంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు. కార్యక్రమంలో సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతి శ్రీమతి జె. అనిత కుమారి, వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి, డా. శ్రీనివాస్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సునంద, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీల నిరసన

భద్రాచలం జూలై 28 (జనంసాక్షి) విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఎన్పీడీసీఎల్ ఉద్యోగులంతా మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం జేఏసీ జిల్లా కన్వీనర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్మికులు ఉద్యోగులు ఉద్యోగుల సంఘాలన్నీ ఏకమైనప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరిస్తే ఉద్యోగులు మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, అంతా ఒక తాటి పైకి వచ్చి ఉద్యమించి న్యాయమైన హక్కులను పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఏడీఈ నరసింహారావు, ట్రేడ్ యూనియన్ నాయకులు వెంకట్రాజు, రామకృష్ణ, ఉదయ్, కేటీఎన్ మూర్తి, సత్యనారాయణ, ప్రవీణ్, ఏఈలు రోహిణి, జ్యోతి, ఉపేందర్, రాజారావులు పాల్గొన్నారు.

# లోన్ పేరుతో మహిళకు సైబర్ షాక్..

❍ మార్ఫింగ్ ఫొటోలతో బెదిరించి రూ.6.70 లక్షలు కాజేసిన కేటుగాళ్లు..

❍- బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు... ❍ రూ.3.20 లక్షలు హోల్డ్ చేసిన పోలీసులు..

❍ 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సూచన..

**బూర్గంపహాడ్ జూలై 28 (జనంసాక్షి)** త్వరగా లోన్ ఇప్పిస్తామని నమ్మించి ఓ మహిళ నుంచి వ్యక్తిగత వివరాలు సేకరించిన సైబర్ నేరగాళ్లు, అనంతరం ఆమె ఫొటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరిస్తూ రూ.6.70 లక్షలు కాజేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని గౌతాపురం కాలనీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బూర్గంపహాడ్ ఎస్ఐ మేడ్రాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. లోన్ మంజూరు చేస్తామని చెప్పిన గుర్తు తెలియని వ్యక్తులు బాధితురాలి ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఫొటోతో పాటు ఇతర వ్యక్తిగత వివరాలను సేకరించారు. కొద్ది రోజుల అనంతరం ఆమె ఫొటోను మార్ఫింగ్ చేసి వాట్సాప్ ద్వారా పంపిస్తూ, డబ్బులు చెల్లించకపోతే సోషల్ మీడియా గ్రూపుల్లో వైరల్ చేస్తామని బెదిరించారు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన మహిళ విడతల వారీగా మొత్తం రూ.6.70 లక్షలను నిందితులు సూచించిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ పోలీసులు వెంటనే స్పందించి బ్యాంకు అధికారులతో సమన్వయం చేసి, బదిలీ చేసిన మొత్తంలో రూ.3.20 లక్షలను హోల్డ్ చేయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని వెల్లడించారు.

**అప్రమత్తంగా ఉంటేనే సైబర్ మోసాలకు చెక్: ఎస్ఐ.**

లోన్, ఉద్యోగం, బహుమతి, పెట్టుబడుల పేరుతో వచ్చే అపరిచితుల కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దని ఎస్ఐ మేడ్రాప్రసాద్ ప్రజలకు సూచించారు. ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత ఫొటోలను తెలియని వ్యక్తులతో పంచుకోవద్దన్నారు. మార్ఫింగ్ ఫొటోలు లేదా వీడియో లతో బెదిరింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, అనంతరం సమీప పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయించాలని సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను సమర్థంగా అరికట్టవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు.

# సమీకృత మండల కార్యాలయాల పనులు వేగవంతం చేయాలి



పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని వరంగల్ క్రాస్‌రోడ్ తరుణీహాట్ వద్ద నిర్మిస్తున్న ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల సముదాయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీ+2 అంతస్తుల భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన తొలి మండల సమీకృత కార్యాలయాల సముదాయం కావడంతో నిర్ణీత గడువులోపు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సముదాయం అందుబాటులోకి వస్తే రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, ఉద్యానవనం, విద్యుత్, విద్య, శిశు సంక్షేమం, రిజిస్ట్రేషన్, ఆర్అండ్బీ, నీటిపారుదల, మిషన్ భగీరథ తదితర శాఖల సేవలు ఒకే ప్రాంగణంలో లభించనున్నాయి. దీంతో ప్రజలు వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమయం, ఖర్చు ఆదా కానుందని కలెక్టర్ తెలిపారు. ఆధునిక కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, వెయిటింగ్ హాల్స్, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, దివ్యాంగులకు ర్యాంపులు, లిఫ్ట్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని శాఖలు ఒకే ప్రాంగణంలో పనిచేయడం వల్ల అధికారుల మధ్య సమన్వయం పెరిగి, ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, ఆర్అండ్బీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో డీపీవో ఆకస్మిక తనిఖీ..

❍రికార్డుల పరిశీలన..

❍పారదర్శక పరిపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచనలు..



**బూర్గంపహాడ్ జూలై 28 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ నిధుల వినియోగంపై క్షుణ్ణంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ లో నిర్వహిస్తున్న పరిపాలనా రికార్డులు, అభివృద్ధి పనుల పురోగతి, నిధుల వ్యయం, సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యనిర్వాహక అధికారి సంపత్ శ్రీనివాస్‌ను పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకుని, రికార్డుల నిర్వహణలో పాటిస్తున్న విధానాలను సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీపీవో అధికారులకు సూచించారు. తనిఖీ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంద నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్నతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బత్తులనగర్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణీ



**బూర్గంపహాడ్ జూలై 28 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని బత్తులనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం టీం సాంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి కృష్ణసాగర్ ఎస్సీ కాలనీ సర్పంచ్ తాటి వాణి ముఖ్య అతిథిగా, ఉపసర్పంచ్ భూక్యా మోహన్ విశిష్ట అతిథిగా హాజరై విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న టీం సాంభవ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ చౌహాన్, పే సెంటర్ హెచ్ఎం సపవత్ జగన్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ బాధ్యులు కంభంపాటి శ్రీను



**భద్రాచలం జూలై 28 (జనంసాక్షి)** ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజుల పేరుతో నిలువు దోపిడీ చేస్తూ పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ ఎవరి దోపిడీ వారిదే అన్నట్టు వ్యవహరిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ బాధ్యులు కంభంపాటి శ్రీను అన్నారు. భద్రాచలంలో మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాచల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కంభంపాటి శ్రీను మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు కళాశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా గాని ఆ ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి ఎవరు అడ్డు రారు మా ఇష్టం అనేసి వస్తాను సారంగా వ్యవహరిస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసార వ్యవహార శైలిని మార్చుకొని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పాఠశాలలు ఫీజులు తీసుకోవాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు , అర్హత లేని వారితో విద్యార్థులకు పాఠాలు చెబుతున్న ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ భద్రాచల పట్టణ సమితి ఈ కార్యక్రమంలో కల్లెం తేజస్ రెడ్డి మడకం అశోక్ ధారావత్ కరుణాకర్ కాసరపు రవి మనోజ్ జగదీష్ పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో బీఎల్ఏలదే కీలక బాధ్యత..

మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనిత,మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్..



**ఖమ్మం రూరల్, జూలై 28 (జనం సాక్షి)** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం విజయవంతం కావడంలో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) పాత్ర అత్యంత కీలకమని ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు కావడంతో పాటు వివరాల్లోని పొరపాట్లను సరిదిద్దేందుకు బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేపట్టాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా అవసరమని, ఈ దిశగా ప్రతి బీఎల్ఏ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి సీతారాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు కడవ నవీన్ బానోతు దివ్య, కాంగ్రెస్ నాయకులు రవి, కందుకూరి వెంకట నారాయణ, బానోత్ హరి బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఇంట్లో రెండుసార్లు ఆగిపోయిన చిన్నారుల నవ్వులు

స్నేహితురాలి చివరి చూపు కోసం పాఠశాల ఎదుట ఎదురుచూసిన విద్యార్థులు






ఎదులాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని వైదిక అంతిమయాత్రలో విషాదఛాయలు

**ఖమ్మం రూరల్,జూలై 28 (జనంసాక్షి):**
ఒక మరణం కుటుంబాన్నే కాదు... ఓ వీధిని, ఓ పాఠశాలను, ప్రజలను ఓ చిన్ననాటి జ్ఞాపకాలను శోకసంద్రంలో ముంచెత్తుతాయి. అలాంటి విషాదాన్నే మిగిల్చింది ఓ చిన్నారి. 14 ఏళ్ల అప్పుడు ఆ తల్లిదండ్రులు ఏ చిరునవ్వునైతే కోల్పోయారు ఇప్పుడు అదే చిరునవ్వుకు దూరమయ్యారు.
ఎదులాపురం మున్సిపాలిటీ 28వ వార్డుకు చెందిన రంగిశెట్టి ఉదయ్?స్రవంతి దంపతులకు జన్మించిన కవల ఆడపిల్లల్లో ఒకరు పసిప్రాయంలోనే పేగు సంబంధిత సమస్యతో మృతి చెందారు. అదే సమస్యతో బాధపడుతున్న వైదికను తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు భరిస్తూ, వైద్య చికిత్సలు అందిస్తూ 14 ఏళ్ల వరకు కాపాడుకున్నారు. కానీ విధి మరోసారి అదే కుటుంబాన్ని పరీక్షించింది. చికిత్స పొందుతూ వైదిక కూడా కన్నుమూసింది. ఒకే సమస్యతో ఇద్దరు కుమార్తెలను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల రోదన చూసి పలువురు కంటతడి పెట్టారు.

**చివరి చూపు కోసం ఎదురు చూసిన స్నేహితులు..**
ఎదులాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వైదికకు స్నేహితులు అంటే ఎంతో ఇష్టం. వారితో కలిసి నవ్వుతూ, ఆడుకుంటూ, చదువుకుంటూ గడిపిన రోజులు ఇప్పుడు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి.ఆమె అంతిమయాత్ర పాఠశాల సమీపానికి వస్తోందని తెలిసిన విద్యార్థులు సాయంత్రం వరకు అక్కడే వేచి ఉన్నారు. వాహనం కనిపించగానే పరుగెత్తుకుంటూ వెళ్లి తమ స్నేహితురాలికి చివరిసారి వీడ్కోలు పలికారు. కడసారి ముఖం చూసిన క్షణంలో పలువురు విద్యార్థులు బోరున విలపించారు. అక్కడున్న ఉపాధ్యాయులు, ప్రజలు కూడా ఆ దృశ్యాన్ని చూసి కన్నీళ్లు ఆపుకోలేకపోయారు.

## మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం 90 శాతం పూర్తి
### మండల తహసీల్దార్ ఉమారాణి



**ఆళ్లపల్లి జూలై 28 (జనం సాక్షి)**
మండలంలో మొత్తం ఎస్ ఐ ఆర్ ఓటర్స్ (ఎన్యూమరేషన్ ఫామ్స్) మొత్తం.9223 ఇందులో ఈరోజు వరకు 8248 డిజిలైజేషన్ పూర్తి చేయడం జరిగింది.ఆళ్లపల్లి మండల తహసిల్దార్ ఉమారాణి మాట్లాడుతూ ఈరోజు వరకు 90% పూర్తి చేయడం జరిగిందని తెలిపారు మొత్తం పోలింగ్ స్టేషన్స్ 11 ఇందులో ఈరోజు వరకు పిఎస్.11.16.17.21.25 ఐదు పిఎస్ లో మొత్తం100% పూర్తి చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా డబుల్స్.షిఫ్టేడ్ .(గ్రామంలో లేనివారు) మరియు మరణించిన వారు ఈరోజు వరకు గుర్తించినవి 600 మరియు 8248 మొత్తం కలిపి 8848 గాను 97% వాఖీ పూర్తి చేయడం జరిగింది తెలిపారు.మండలంలోని 97% సాధించిన విషయంలో క్షేత్రస్థాయిలో ప్రతి బి.ఎల్.ఓ ల వద్దకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫామ్స్ తీసుకున్న వాళ్లు తిరిగి సంబంధిత బి ఎల్ ఓలకు సకాలంలో సమర్పించాలని లేని యెడల మీయొక్క ఓటుని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.



## కల్లూరురైతువేదికలో విత్తన మేళా నిర్వహణ

**కల్లూరు జూలై 28(జనంసాక్షి)**
కల్లూరు రైతువేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల కొరకు విత్తన మేళ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి మాదా బత్తుల రూప రైతులకు వర్షాభావం, ఆలస్యంగా వచ్చే వర్షాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచడం లక్ష్యంగా కాంటింజెన్సీ ప్లానింగ్ విత్తన మేళా నిర్వహించడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, పుర ప్రముఖులు పసుమర్తి రామకృష్ణారావు తదితరులు రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయవలసిన ప్రత్యామ్నాయ పంటలు, మెట్ట ప్రాంతాలకు అనువైన పంటల ఎంపిక, విత్తన శుద్ధి, ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ నీటి యాజమాన్యంపై సూచనలు అందించారు.అదేవిధంగా రైతులకు నాణ్యమైన విత్తనాల లభ్యత, వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శాస్త్రీయ పద్ధతులను అనుసరించి పంట సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు కోరారు.

### ఎల్ నినో ప్రభావం వలన రైతులు వరి వేసుకోవద్దు
## ఆరుతడి పంటలే వేసుకోవాలి
### పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల



**కొత్తగూడెం క్రైమ్ ,జూలై28 (జనం సాక్షి)**
ఎల్ నినో ప్రభావం వలన రైతులు వరి పంటలను వేసు కోవద్దని ఆరుతడి పంటలే వేసుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం లోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన విత్తనమేలలో రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. రైతులకు వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు పడే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వరి పంట వేసుకుంటే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ప్రత్యామ్నాయ పంటలుగా కంది, మినుములు, పెసర, మొక్కజొన్న, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, ఆయిల్ ఫామ్, కూరగాయలు,సజ్జలు,రాగులు వంటి ఆరుతడి పంటలు వేసుకోవాలన్నారు. 27, 28, 29 తేదీల్లో రైతు వేదికల్లో విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నారని అన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి.శంభో శంకర్, ఏ.ఇ.ఓ లు సత్యం, విశాల, పవన్, హార్టికల్చర్ ఆఫీసర్ కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, రైతులు కొండం వెంకన్న గౌడ్, పుప్పాల నాగేశ్వరరావు, భద్రు, సుధాకర్, రాములు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

### సూపర్ వైజర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా
## మోహన్ బాబు, రన్ను హుస్సేన్..
### భారజల కర్మాగారం మణుగూరులో జరిగిన సైంటిఫిక్ అసిస్టెంట్స్ ఏకగ్రీవ ఎన్నిక..




**అశ్వాపురం జులై 28 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరు లో జరిగిన సైంటిఫిక్ అసిస్టెంట్స్ అసోసియేషన్ (సాస్స ) ఎలక్షన్స్ ఫలితాలు ఏకగ్రీవం అయ్యాయి. ప్రెసిడెంట్ బి. మోహన్ బాబు, జనరల్ సెక్రటరీ షేక్. రన్ను హుస్సేన్ ఉపాధ్యక్షులు ఏ. శ్రీనివాసులు, ఎం. నాగేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శి డి. నవీన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంకట ప్రసాద్, వెల్ఫేర్ సెక్రెటరీ ఎం. పాండు, ఆఫీస్ సెక్రటరీ బి.ఎం.వి నాగవేంద్రరావు, కోశాధికారి జయశంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎన్ డి. జై సన్, సిహెచ్ వి రమణ, జి దిలీప్ కుమార్, సముద్రాల శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు. ఈ ప్రక్రియ అంత కూడా ఎలక్షన్ ఆఫీసర్ బి అనిల్ కుమార్ సమక్షంలో జరిగాయి. ఈ ఏకగ్రీవ ఎన్నికల సమయంలో సహకరించిన అన్ని రకాల ట్రేడ్ యూనియన్ నేతల కు మోహన్ బాబు,రను హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు. సమష్టిగా అందరిని కలుపుకొని కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలియచేశారు.

## గుట్ట మొరం వేయాలి..
### లేకపోతే పంచాయతీ కార్యాలయం ముందు రైతుల నిరసన

**చంద్రుగొండ, జూలై 28 (జనం సాక్షి):**
చంద్రుగొండ మండల పరిధిలోని మునగాల మోహన్‌రావు పంటచేను సమీపం నుంచి వెంకటాపురం వెళ్లే గ్రావెల్ రోడ్డులో రెండు చోట్ల తూర వేసి పిసర మట్టి పోయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రహదారిపై వ్యవసాయ పనులకు ఉపయోగించే ట్రాక్టర్లు, మందు కట్టలు, అరకలు, పశువులు రాకపోకలు సాగించడం కష్టంగా మారిందని తెలిపారు. వెంటనే పంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై గుట్ట మొరం ఏర్పాటు చేసి రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో రైతుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు తంబళ్ల మంగయ్య, జానపాటి నరేష్, దోరేపల్లి లింగరాజు, రామ్‌శెట్టి బాలాజీతో పాటు ఆ ప్రాంత రైతులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన కళాశాల బృందం



**బోనకల్, జులై 28 (జనంసాక్షి):**
బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు . ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాలలో హరితహారం ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ ఈరోజు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమం ఎంతో గొప్పది మన పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని,చెట్లు మనకు ప్రాణవాయువును,నీడ ,వర్షాలు, స్వచ్ఛమైన గాలి , పర్యావరణ సమతుల్యతను అందిస్తాయి .అందుకే ఒక మనిషి ఒక మొక్క అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి నేటి కాలంలో పెరుగుతున్న కాలుష్యం అడవుల నరికివేత వాతావరణ మార్పులు వంటి సమస్యలకు చెట్లు పెంపకం ఒక ముఖ్యమైన పరిష్కారం అన్నారు. మనము నాటే ప్రతి మొక్క భావితరాలకు అమూల్యమైన సంపద. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా భావంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి. ఒక మొక్కను నాటి అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు జాగ్రత్తగా చూసు కోవాలని కోరారు. కళాశాల రాజనీతి ఆధ్యాపకులు జోనతాన్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ యూనిట్ కి అభినందనలు తెలియ జేశారు. లైబ్రరీన్ మోహన్ మాట్లాడుతూ వాలంటీర్స్ తో స్లొగన్స్ ని చెప్పించడం జరిగింది.
చెట్లు నాటుదాం – ప్రకృతిని కాపాడుదాం,

**పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు**
హరితహారం లక్ష్యాలను విజయవంతం చేయడానికి మనందరం కృషి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, శాంతి ప్రియ, యశోద, యూ డి సి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# మోడల్ అంగన్వాడీ కేంద్రంలో అన్ని కష్టాలే..!

## వర్షం వచ్చినా.. ఎండ మండినా చిన్నారుల అవస్థలు తప్పవు

**చంద్రుగొండ, జూలై 28 (జనం సాక్షి):**
రాష్ట్రంలోనే తొలిసారిగా అశ్వరావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలం మద్దుకూరు మరియు అన్నారం తండా గ్రామాల్లో ఒక్కోటి రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన మోడల్ అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభమైన నాటి నుంచి చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- ఈ భవనాలను గత ఏడాది 23 ఏప్రిల్ 2025న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఆధునిక హంగులతో నిర్మించిన ఈ భవనాలు బయటకు ఆకర్షణీయంగా కనిపిస్తున్నప్పటికీ, వినియోగంలో మాత్రం తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- వర్షం కురిసిన ప్రతిసారి పైకప్పు నుంచి జల్లులు లోపలికి రావడంతో తరగతి గదులు పూర్తిగా తడిసిపోతున్నాయి. దీంతో చిన్నారులను కూర్చోబెట్టి బోధించడం కూడా కష్టంగా మారుతోంది.
- మరోవైపు, ఎండాకాలంలో పైభాగంలో ఏర్పాటు చేసిన రేకులు అధిక వేడిని వెదజల్లడంతో గదులు భరించలేని విధంగా వేడెక్కి, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

**అంగన్వాడీ టీచర్ మాటల్లో...**

"వర్షాకాలంలో జల్లులు లోపలికి రాకుండా, ఎండాకాలంలో అధిక వేడి తగ్గేలా తక్షణమే తగిన మార్పులు చేపట్టాలని అధికారులను కోరుతున్నాం. చిన్నారుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలి."

– శోభ, అంగన్వాడీ టీచర్, మద్దుకూరు కేంద్రం











**సమస్యలు ఇవే..**



వర్షం వచ్చినప్పటికీ.. పైకప్పు నుంచి జల్లులు లోపలికి రావడం



ఎండాకాలంలో రేకులు అధిక వేడిని వెదజల్లడంతో గదులు వేడెక్కడం

**గ్రామస్థుల కోర్కెకు సరైన పరిష్కారం**

- వర్షం నీరు లోపలికి రాకుండా వాటర్‌ప్రూఫ్ చర్యలు తీసుకోవాలి.
- వేడి తగ్గించే ఇన్సులేషన్ లేదా తగ్గిన రేకులు మార్పు చేపట్టాలి.
- చిన్నారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలి.

ఈ అంశంపై సంబంధిత అధికారులు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన మరమ్మతులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గ్రామస్తులు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

**చంద్రుగొండ, జూలై 28 (జనం సాక్షి):**
రాష్ట్రంలోనే తొలిసారిగా అశ్వరావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలం మద్దుకూరు మరియు అన్నారం తండా గ్రామాల్లో ఒక్కోటి రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన మోడల్ అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభమైన నాటి నుంచి చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఈ భవనాలను గత ఏడాది 23 ఏప్రిల్ 2025న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఆధునిక హంగులతో నిర్మించిన ఈ భవనాలు బయటకు ఆకర్షణీయంగా కనిపిస్తున్నప్పటికీ, వినియోగంలో మాత్రం తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
వర్షం కురిసిన ప్రతిసారి పైకప్పు నుంచి జల్లులు లోపలికి రావడంతో తరగతి గదులు పూర్తిగా తడిసిపోతున్నాయి. దీంతో చిన్నారులను కూర్చోబెట్టి బోధించడం కూడా కష్టంగా మారుతోంది. మరోవైపు, ఎండాకాలంలో పైభాగంలో ఏర్పాటు చేసిన రేకులు అధిక వేడిని వెదజల్లడంతో గదులు భరించలేని విధంగా వేడెక్కి, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.
జనం సాక్షి ప్రతినిధి మద్దుకూరు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడి అంగన్వాడీ టీచర్ శోభ మాట్లాడుతూ, వర్షాకాలంలో జల్లులు లోపలికి రాకుండా, ఎండాకాలంలో అధిక వేడి తగ్గేలా తక్షణమే తగిన మార్పులు చేపట్టాలని అధికారులను కోరారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.
ఈ అంశంపై సంబంధిత అధికారులు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన మరమ్మతులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గ్రామస్తులు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.



# స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర టిఎస్

## పర్యావరణ పరిరక్షణలో మన వంతు బాధ్యతను నెరవేర్చుదాం.. అంటున్న స్మార్ట్ కిడ్జ్ పాఠశాల



**ఖమ్మం, జూలై 28, (జనంసాక్షి) :**
స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన పర్యావరణ సహిత జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య తో కలిసి జ్యూట్ బ్యాగుల ఆవిష్కరణను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ ను దూరంగా ఉంచాలని , పర్యావరణ సహిత జూట్ బ్యాగులను ప్రతి ఒక్కరూ వినియోగించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి అందరికీ పంపిణీ చేయడం అభినందనీయం అని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాల జ్యూట్ బ్యాగులను తయారు చేయించి అందరికీ పంపిణీ చేస్తున్నాము అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతను విద్యార్థులు తెలుసుకుని ఆచరించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరంతో పాటు ఈసారి కూడా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 28 (జనం సాక్షి)**
అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ అండ్ ఇతర మిల్ కార్మికులు చట్టబద్ధమైన హక్కులుకల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో,డి శ్రీనివాసరా. ఏ వెంకన్న ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో అనేక రంగాల్లో పనిచేస్తున్న హమాలీ మిల్ కార్మికులు 3 లక్షలకు పైనే ఉన్నారు.జట్టు.ముఠా, కాలస్తీ, హమాలీ, దడవాయి లాంటి పేర్లతో పిలవబడే వీరికి ఎటువంటి రక్షణ లేదు. ఎగుమతి, దిగుమతి, తోలకం, గ్రేడింగ్, మోత, నెట్టుగట్టడం, తిరగవేయడం, ప్యాకింగ్, కుట్టు, సరుకు రవాణాలాంటి రకరకాల పనులు నిర్వహించే హమాలీల బ్రతుకులు కడు దుర్భరంగా వున్నాయి. వస్తువులు ఒకచోట నుండి మరోక చోటుకు రవాణా జరగాలంటే ఈ ముఠా కార్మికులు చేసే పని కీలకమైనది. నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, కాస్మోటిక్, సామాగ్రి, విలాస వస్తువులు ఇలా ఒకటి, రెండు కాదు సమస్త వస్తువులను వినియోగదారులకు చేరవేయాలంటే హమాలీల పనే కీలకమైనది. వ్యవసాయం, పండిన పంట మార్కెట్లో చేరవేయడంలో, మార్కెట్ నుండి మిల్లులకు , వినియోగదారులకు అందించడంలో వీరే కీలకం. వీరు ఒక రోజు పనిచేయకపోతే సమస్త రవాణా స్తంభించి పోతుంది. అటువంటి ప్రధాన రంగాల్లో పనిచేస్తున్న హమాలీల స్థితిగతుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వరంగ సంస్థలైన విద్యుత్, ఆర్టీసి, సింగరేణి, మార్కెట్ యార్డులు, సివిల్ సప్లయ్, , వేర్ హౌస్ లాంటి గోడౌన్ వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలు, గ్రైనైట్, మార్బుల్లో, సంస్థల్లో, షాపుల్లో, దుకాణాల్లో, ట్రాన్స్ పోర్ట్ తదితర అన్నిచోట హమాలీలు పనిచేస్తున్నారు. వీరికి పి.ఎఫ్.. ఇ ఎస్.ఐ., సౌకర్యాలు గాని, వైద్య సదుపాయాలు గాని, ప్రమాదాలకు నష్టపరిహారం, గ్రాట్యుటీ, బోనస్లు వర్తించడం లేదు. కేవలం సంఘ బలం ద్వారా, తమ ఐక్యత ద్వారా మాత్రమే కొన్ని హక్కులను అమలవుతున్నాయి.. ప్రభుత్వపరంగా వీరికి ఎటువంటి రక్షణ కల్పించడం లేదు. అందుకు హమాలీలకు అన్ని చట్టాలు వర్తించే విధంగా వారికి ఉపాధిని కాపాడే విధంగా సమగ్ర శాసనాన్ని చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా ప్రగతిశీల అమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ జే రాంబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు శోభన్ నాగేశ్వరరావు× శ్రీను దాసు నాగరాజు సైదులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా, డీఏపీ సకాలంలో అందించాలి

## కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంపై అశ్వాపురం బీఆర్ఎస్ పార్టీ మండిపాటు..



**అశ్వాపురం, జూలై 28 (జనంసాక్షి):**
రైతులకు యూరియా, డీఏపీ, 20-20 వంటి ఎరువులను సకాలంలో అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు యూరియా ఎలాంటి ఇబ్బందులు లేకుండా లభించేదని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. యాప్ ద్వారా యూరియా పంపిణీ నిర్ణయం ఆచరణ సాధ్యం కాదని, షాపుల్లోనే స్టాక్ లేకపోతే యాప్ ద్వారా ఎలా లభిస్తుందని ప్రశ్నించారు.
డీఏపీ, 20-20తో పాటు ఇతర ఎరువులు కూడా రైతులకు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ దుకాణాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొందరు వ్యాపారులు ఒక ఎరువు కొనుగోలు చేస్తే మరో ఉత్పత్తిని తప్పనిసరిగా కొనాలంటూ రైతులపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు.ఎల్నినో ప్రభావంతో అరకొర వర్షాలు కురుస్తుండగా, ఎరువుల కొరత రైతులను మరింత ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. పీఏసీఎస్ కేంద్రాల్లో ఇండెంట్ పెట్టినా డీఏపీ, 20-20 స్టాక్ అందడం లేదని తెలిపారు.
రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే యూరియా, డీఏపీ, 20-20 ఎరువులను రైతులకు సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని, ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో వ్యవసాయ శాఖ కార్యాలయాల ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించింది.
ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, కందుల కృష్ణార్జునరావు, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సూదిరెడ్డి గోపిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, మండల యువజన అధ్యక్షుడు గద్దాల రామకృష్ణ, నెల్లిపాక సర్పంచ్ మంద్రు రామకృష్ణ, కళ్యాణపురం ఉపసర్పంచ్ చల్లా రాజేష్, గొర్రె ముచ్చ వెంకటరమణ, నజీర్ సోను, శెట్టిపల్లి శేఖర్, మురికిపూడి అశోక్, పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అక్రమాలపై విజిలెన్స్ విచారణకు బిఆర్ఎస్ డిమాండ్




ఖమ్మం కార్పొరేషన్, జూలై 28 (జనం సాక్షి ) ఖమ్మం జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద మంజూరు చేసే రుణాలు, తథాస్తుగా పాఠశాల విద్యారంగంలో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు మరియు ఆయా పోస్టుల నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని భారత రాష్ట్ర సమితి పార్టీ తీవ్రంగా ఆరోపించింది. జిల్లాలో తలెత్తిన ఈ అక్రమాలపై తక్షణమే విజిలెన్స్ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,

స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని జిల్లాలోని కొందరు దళారులు, రాజకీయ నాయకులు, బ్యాంక్ అధికారులు కలసి పక్కదారి పట్టించారు.

సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో దాదాపు 90 శాతానికి పైగా ఎలాంటి యూనిట్లు (పరిశ్రమలు) స్థాపించకుండానే రూ. 10 కోట్లకు పైగా రుణ సబ్సిడీలను బినామీల పేరిట బదిలీ చేసుకున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన, జియో ట్యాగింగ్ నిబంధనలను బొందపెట్టి దళారులతో కుమ్మక్కైన జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ అధికారులు పెద్ద ఎత్తున ఈ రుణాలు మంజూరు చేశారు. నిజమైన అర్హత కలిగిన మహిళా అభ్యర్థులకు బ్యాంకు లోన్లు ఇవ్వకుండా వేధిస్తుంటే, పైరవీకారులకు మాత్రం సబ్సిడీలు క్షణాల్లో విడుదలవుతున్నాయి. ఈ కుంభకోణంపై జిల్లా కలెక్టర్ వెంటనే విజిలెన్స్ విచారణ కమిటీని నియమించాలని, అక్రమాలకు పాల్పడిన సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ సహా బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా మంజూరైన రుణాలపై, ఆయా యూనిట్ల ఉనికిపై నిష్పాక్షిక విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని, దరఖాస్తు చేసుకున్న 1400 మందికి పైగా నిరుద్యోగుల వివరాలు, వారి విద్యార్హతలు, వేసిన ఇంటర్వ్యూ మార్కులను వెంటనే బహిరంగపరచాలని, ఈ అక్రమాల్లో భాగస్వాములైన ఇండస్ట్రియల్, ఖాదీ, బ్యాంకింగ్ మరియు విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, బాధితులైన నిరుద్యోగ యువతకు మరియు అర్హులైన అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని, అవసరమైతే జిల్లా కలెక్టర్‌ను కలిసి బాధితుల ఆధారాలతో నిలదీస్తామని హెచ్చరించారు".

ఈ మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు ఉ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, మాజీ మండల, నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, నాయకులు బిచ్చాల తిరుమల రావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, యలమద్ది రవి, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ బూటకపు డ్రామాలు: పొంగులేటి సుధాకర్ రెడ్డి

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 28( జనంసాక్షి )** ఢిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపడుతున్న నిరసనలు రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న బూటకపు డ్రామాలేనని బీజేపీ జాతీయ నాయకుడు, కర్ణాటక?తమిళనాడు రాష్ట్రాల ఇన్‌చార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో దొంగ ఓట్లు తొలగిపోతున్నాయనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ నిరాధార ఆరోపణలు చేస్తోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగ ుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావుతో కలిసి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పరిశీలించారు. అంతకుముందు ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జంతర్‌మంతర్ వేదికగా కాంగ్రెస్ చేపడుతున్న దీక్షలు, నిరసనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కావని, రాజకీయ ప్రచారం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలేనని పొంగులేటి అన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ కెమెరాల ముందు కనిపించేందుకు మాత్రమే ఆందోళన లను ఆశ్రయిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజలకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ విధానాలు లేవని, దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని డాక్టర్ పొంగులేటి ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, ఇతర ఎన్నికల హామీలు అమలులోకి రాకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందని, శాంతిభద్రతల పరిస్థితి



క్షీణించిందని, ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటాలు, రాజకీయ కక్షసాధింపులకే పరిమితమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వరరావు, రుద్ర ప్రదీప్, గుత్తా వెంకటేశ్వర్లు,నున్న రవికుమార్ , శీలం పాపారావు, శాసనాల సాయిరాం, శ్యామ్ రాథోడ్ , పమ్మి అనిత, వీరవల్లి రాజేష్, కొనతం లక్ష్మీనారాయణ, మంద సరస్వతి, ఆర్ వి ఎస్ యాదవ్, బండ్ల రీగన్ ప్రతాప్, కొణతం లక్ష్మీనారాయణ, కుమిలి శ్రీనివాస్, తాజ్నూత్ భద్రం, గడీల నరేష్, నక్క రవి గౌడ్,వెంకటనారాయణ యాదవ్, పిట్టల వెంకట నరసయ్య, గుత్తా వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో మొక్కల నాటే కార్యక్రమం

◆పంచుదాం-నాటుదాం-పెంచుదాం", "బోకేలు వద్దు.. మొక్కలే ముద్దు"

**కొత్తగూడెం క్రైమ్, జూలై28 (జనం సాక్షి)** పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సోమవారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయులు ఎం. చందు సూచన మేరకు "పంచుదాం?నాటుదాం?పెంచుదాం", "బోకేలు వద్దు.. మొక్కలే ముద్దు" అనే నినాదాలతో ఆంగ్ల ఉపాధ్యాయుడు బాలు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు.



ఈ సందర్భంగా యంగ్ ఇండియన్ జాతీయ సేవా పురస్కార్ గ్రహీత బాలు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం లేదా ఇతర శుభకార్యాల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలే సర్వ మానవాళికి జీవనాధారమని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ తెలుగు బాలు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, స్వరూప రాణి, పీడీ బాలసుబ్రహ్మణ్యం, పద్మావతమ్మ, సతీష్ కుమార్, భగవాన్ దాస్, కోటేశ్వరరావు, గంగా, రామ్ దన్, విజయమ్మ, సుక్యా, అంజయ్య, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జనగణన విధులు నిర్వహించిన ఎన్యుమరేటర్లకు రెమ్యూనరేషన్ వెంటనే మంజూరు చేయాలి

### మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత

### ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు జోగా రాంబాబు

**ఆళ్లపల్లి జూలై 28(జనం సాక్షి)** కేంద్ర ప్రభుత్వం జనగణనలో భాగంగా 2026 మే నెలలో మొదటి దశలో జనగణన సర్వేలో పాల్గొన్న సూపర్వైజర్లు,ఎన్యుమరేటర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లకు విధులు నిర్వహించిన వారికి రెమ్యూనరసన్ వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత. ఉపాధ్యాయ పోరాట జిల్లా కమిటీ నాయకులు జోగారాంబాబు,ఇస్లావత్ హాతిరామ్ మాట్లాడుతూ జనగణన విధుల్లో పాల్గొన్న



సూపర్వైజర్లు,ఎన్యుమరేటర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లకు అందరికీ డ్యూటీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఆళ్లపల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ కి వినతిపత్రం అందించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ ఆఫర్ మరియు యు డైస్ ప్లేస్ లో విద్యార్థుల వివరాలు నమోదు చేయడానికి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం ఇతర పత్రాలలో మంజూరు జాప్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని మండల తహసిల్దార్ కోరామని తెలిపారు.

## స్త్రీ నిధి లావాదేవీలు డిజిటల్ పద్ధతిలోనే జరగాలి ..

## అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం కార్పొరేషన్, జూలై -28( జనం సాక్షి )** మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెంది, తమ ఆదాయాన్ని పెంచుకునేలా సకాలం లో రుణాలను అందిస్తూ, నూరు శాతం రికవరీ సాధించేలా స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. మంగళవారం



కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి కమిటీ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో సిబ్బంది మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా వచ్చే నెల నాటికి రికవరీ శాతం ఖచ్చితంగా 60 శాతానికి చేరాలని, రాబోయే సమావేశంలో ప్రగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని అన్నారు.

**మన స్త్రీ నిధి యాప్ ద్వారానే రికవరీ**

స్త్రీ నిధి రుణ రికవరీ ప్రక్రియమరింత పారదర్శకంగా, వేగంగా సాగడానికి మరియు నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు రికవరీ మొత్తాన్ని పూర్తిగా 'మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే సేకరించాలని ఆదేశించారు. యాప్‌పై ప్రతి ఎస్.హెచ్.జి మహిళకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం పట్టణాలలో వార్డుల వారీగా, గ్రామాల్లో వీఓ ల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మహిళల మొబైల్స్‌లో యాప్ డౌన్‌లోడ్ చేయించి, రికవరీ చేసే విధానాన్ని డెమో పద్ధతిలో వివరంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీరామ్ మాట్లాడుతూ, గ్రామ సంఘాల్లో స్త్రీ నిధి రికవరీ నిధులను సొంతానికి వాడుకుంటూ దుర్వినియోగానికి పాల్పడిన వీఓఏ లపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి రికార్డులను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో మెప్మా పీడీ, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ జి. రవీందర్ నాయక్, మెప్మా డీఎంసీ, ఏడీఎంసీ, టీఎంసీ, ఐదు టీఎల్ఎఫ్ మెప్మా సిబ్బంది, 20 మండలాల ఏపీఎంలు, స్త్రీ నిధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉచిత ప్రయాణం.. మగవారికి కరవైన గౌరవం..

- బస్సుల్లో నలిగిపోతున్న వృద్ధులు, రోగులు, ఉద్యోగులు..
- పురుషుల ఆవేదన కాదు.. ఆత్మగౌరవ సమస్య..
- టికెట్ కొన్న సీట్ ఇవ్వకపోతే కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించాలి..




**మణుగూరు, జూలై 28 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది. ఆడబిడ్డలు రూపాయి ఖర్చు లేకుండా శుభకార్యాలకు, పుణ్యక్షేత్రాలకు, వ్యాపార పనులకు వెళ్తుండటం శుభపరిణామం. అయితే, ఇదే సమయంలో నాణేనికి ఉన్న మరో వైపును కూడా మనం చూడాలి. పూర్తి డబ్బులు పెట్టి టికెట్ కొంటున్న పురుషులు, ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు, ఆఫీసులకు వెళ్లే మధ్యతరగతి మగవారు నేడు బస్సుల్లో పడుతున్న నరకం వర్ణనాతీతం.వీరి ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలి? 60-70 ఏళ్లు పైబడిన వృద్ధులు చేతిలో కర్ర పట్టుకుని బస్సు ఎక్కితే.. కనీసం నిలబడటానికి కూడా స్థలం దొరకడం లేదు. కాళ్లు వణుకుతున్నా గంటల తరబడి నిలబడే ప్రయాణించాల్సి వస్తోంది.ఆసుపత్రికి వెళ్లే రోగులు కిడ్నీ డయాలసిస్, కీమోథెరపీ లేదా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వెళ్లే మగవారు బస్సుల్లో కనీసం కూర్చోలేక అల్లాడిపోతున్నారు. టైమ్‌కు ఆఫీసులకు వెళ్లాల్సిన ఉద్యోగులు ఫ్యాక్టరీలకు వెళ్లే కార్మికులు, బస్సుల్లో ఫుట్‌బోర్డులపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వేలాడుతున్నారు. టికెట్ కొన్నా ప్రయాణించే హక్కును కోల్పోతున్నారు.మహిళా లోకమా.. కాస్త ఆలోచించండి!ఆర్టీసీ నిబంధనల ప్రకారం బస్సులో ఎడమవైపు సీట్లు మహిళలకే ఉంటాయి. అక్కడ మగవారు కూర్చుంటే కండక్టర్లు వెంటనే లేపేస్తారు. కానీ, కుడివైపు ఉండే 'జనరల్ సీట్లు' అందరికీ సమానమైనవి. మహిళల సీట్లు ఖాళీగా ఉన్నా, లేదా నిండిపోయినా... చాలామంది మహిళలు జనరల్ సీట్లలో కూడా కూర్చుంటున్నారు.పక్కనే ఒక వృద్ధుడు కాళ్లు నొప్పులతో వణుకుతూ నిలబడి ఉన్నా, ఒక రోగి నీరసంగా ఉన్నా.. 'ఇది జనరల్ సీటు, మాకు కూడా హక్కు ఉంది' అని అంటే ఆడవారిని కూర్చోనివ్వరా...అని గొడవకు దిగుతున్నారు.ఇద్దరు కూర్చునే సీట్లో ఒక మహిళ కూర్చుంటుంది పక్కకు జరుగు కూర్చుంటాను వారు నన్ను ముట్టుకోకు నా పక్కన కూర్చో వద్దని తిడుతున్నారు.మొత్తం మహిళలే కూర్చుంటే డబ్బులు పెట్టీ టికెట్ కొన్న మగవారి పరిస్థితి ఏమిటి.? మొండిగా కూర్చోవడం ఎంతవరకు న్యాయం? చట్టం మీకు ఉచిత ప్రయాణాన్ని ఇచ్చింది.. కానీ తోటి మనుషుల పట్ల మానవత్వాన్ని మర్చిపొమ్మని చెప్పలేదు కదా? మీ ఇంట్లో కూడా తండ్రి, భర్త, అన్నదమ్ములు ఉంటారు. వారు కూడా వేరే బస్సులో ఇలాంటి నరకాన్నే అనుభవిస్తున్నారని ఒక్క క్షణం ఆలోచించండి.

**మోటార్ వాహనాల చట్టం ఏం చెబుతోంది:**
మోటార్ వాహనాల చట్టం ప్రకారం ఆర్టీసీ బస్సు లో డబ్బులు పెట్టి టికెట్ కొన్న ప్రతి ఒక్కరికీ సురక్షితమైన సీటు, ప్రయాణం పొందే హక్కు ఉంటుంది. సామర్థ్యానికి మించి ఓవర్‌లోడింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగితే ప్రాణనష్టం ఎక్కువగా ఉంటుంది. నిబంధనల ప్రకారం పల్లె వెలుగు బస్ లో 50 నుంచి 56 ఎక్స్‌ప్రెస్ 42 నుంచి 48, ఏసీ ,స్లీపర్ 30 నుంచి 36 మంది ప్రయాణికులు ఉండాలి.పైన తెలిపిన సీటింగ్ కెపాసిటీ ప్రకారమే ప్రమాదం జరిగిన వారికి భీమా చెల్లింపులు జరుగుతాయి. మిగిలిన వారికి ఎలాంటి నష్టపరిహారం అందదు. డబ్బులు కట్టినా సీటు ఇవ్వకపోవడం వినియోగదారుల హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. దీనిపై ప్రయాణికులు కన్స్యూమర్ కోర్టులను ఆశ్రయించి నష్టపరిహారం పొందే హక్కు ఉంది అలాంటి సంఘటనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో ఈ మధ్యకాలంలో జరిగింది..

1.తెలంగాణ ఆర్టీసీ బస్సులో దివ్యాంగుడికి రిజర్వు చేసిన సీటు నిరాకరించి నందుకుగాను 2021 లో మెదక్ జిల్లా కన్స్యూమర్ కోర్టు ఆర్టీసీకి పదివేల జరిమానా విధించింది.

2.ఏపీఎస్ఆర్టీసీ 2026 జరిగిన సంఘటన బస్సులో విపరీతమైన రద్దీ కారణంగా డబ్బులు పెట్టి టికెట్ కొన్న సీటు దొరక్క మధ్యలోనే దిగిపోయిన ఒక ప్రయాణికుడికి కాకినాడ జిల్లా వినియోగదారుల కమిషన్ ఏపీఎస్ఆర్టీసీకి రూ.15085 నష్టపరిహారం చెల్లించమని ఆర్టీసీని ఆదేశించింది.

**ప్రభుత్వం, ఆర్టీసీ ఏం చేయాలి.?:**
మహాలక్ష్మి పథకం విజయవంతం కావాలంటే కేవలం మహిళలకు ఉచితమని ప్రకటించడమే సరిపోదు. దానికి తగ్గట్టుగా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. లేదా పల్లె వెలుగు బస్ లకే పరిమితం చేయాలి. పేద మగ ప్రయాణికులు సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులలో ప్రయాణం చేసే స్తోమత లేకపోవచ్చు. ఎక్స్‌ప్రెస్ బస్సులో జనరల్ సీట్లపై పురుషులకు ఉన్న హక్కులను కాపాడాలి. నిలబడిన వృద్ధులకు, పురుషులకు సీట్లు ఇప్పించే బాధ్యతను కండక్టర్లు తీసుకోవాలి.రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో, పీక్ అవర్స్ (ఆఫీస్ వేళల్లో) అదనపు ట్రిప్పులు వేసే విధంగా ఆర్టీసీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
ఒక వర్గానికి మేలు చేసే క్రమంలో మరొక వర్గానికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. టికెట్ కొంటున్న పురుషుల జేబులకు చిల్లు పడటమే కాకుండా, వారి ఆత్మగౌరవం కూడా బస్సు ఫుట్‌బోర్డులపై వేలాడే పరిస్థితి రాకూడదు. ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికైనా కళ్లు తెరిచి పురుష ప్రయాణికుల హక్కులను కాపాడాలని మగ ప్రయాణికులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఉచిత ప్రయాణం అనేది మహిళల సాధికారతకు చిహ్నం కావాలి కానీ, తోటి పురుష ప్రయాణికుల శాపనార్థం కాకూడదు. ప్రభుత్వం, ఆర్టీసీ ప్రయాణికులు అందరూ కలిసికట్టుగా ఆలోచిస్తేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతోంది.



## సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సమర్థవంతంగా పనిచేయాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 28 (జనం సాక్షి )** నేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్..నేరాలు, దొంగతనాలు, దోపిడీలు తదితరాలను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... నేరాల ఛేదనలో కీలకంగా వ్యవహరించే సీసీఎస్‌ను పటిష్ఠ పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అంతేకాక ప్రాపర్టీ రికవరీపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు వేగవంతం చేయడానికి క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలాని ఆదేశించారు.

సర్ 2026 ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీలు

## సహకారం అందించాలి

### సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**కల్లూరు జూలై 28(జనం సాక్షి)** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సత్వర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సర్2026 విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కోరారు. మంగళవారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధ్యక్షతన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్-కలెక్టర్ సర్-2026 కార్యక్రమం అమలు పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రక్రియలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సమగ్రంగా అవగాహన కల్పించారు.అలాగే, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సమయానుకూలంగా విజయవంతంగా పూర్తి చేయుటకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించాలని సబ్-కలెక్టర్ కోరారు.



## సాయి అన్వేష్ రెడ్డి జ్ఞాపకార్థం కోర్లగూడెం సొసైటీకి కుర్చీలు వితరణ



**కల్లూరు జూలై 28 (జనం సాక్షి)** మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన స్వర్గీయ కీసర సాయి అన్వేష్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం సొసైటీకి సుమారు 12వేల రూపాయల విలువ కలిగిన 20 కుర్చీలను వితరణగా వారి తండ్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర రవీందర్రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు.తన కుమారుడి జ్ఞాపకాన్ని సేవా కార్యక్రమాల ద్వారా చిరస్థాయిగా నిలబెడుతున్న కీసర రవీందర్ రెడ్డిని గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పేరువంచ కాంగ్రెస్ నాయకులు కీసర మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కొర్లగూడెం మాజీ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి, కోర్లగూడెం సర్పంచ్ మోదుగు నాగ జ్యోతి,అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కీసర వంశీ, గాదె కిరణ్, వేణు, ఏసు రెడ్డి, సమేష్, కృష్ణ, సహకార సంఘం అధికారులు నవీన్, నిరోషా సౌజన్యతదితరులుపాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు బ్యాగులను బహుకరించిన మెట్టు వెంకటరామిరెడ్డి

**చింతలపాలెం(జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం,దొండపాడు గ్రామంలోని ఎంపీపీఎస్ ఎస్సి కాలనీ పాఠశాలలో చదివే 40 మంది విద్యార్థులకు పాఠశా లలో చదివే విద్యార్థి తండ్రి సాలె నాగ రాజు(శివ)విజ్ఞప్తి చేయగా గ్రామానికి చెందిన మెట్టు వెంకటరామిరెడ్డి వెంటనే స్పందించి బ్యాగులు బహూకరించటం జరిగింది.ఈ బ్యాగుల పంపిణీలో గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య యాదవ్, ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దారెడ్డి నరసింహారెడ్డి,సాలె శివ,గ్రామ వార్డు మెంబర్లు నన్నె పంగు శేఖర్,రేపా ల సత్యవతి బాబూరావు,బత్తుల జోజ ప్ప,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస చారి, ఉపాధ్యాయులు రాజేష్, లక్ష్మి,యామిని,సుజాత,ఇతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పాశం గోపాల్ రెడ్డి ఆర్థిక సాయం



**గుర్రంపోడు(జనంసాక్షి):**

మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పర్యటించి అనారోగ్యం, రోడ్డు ప్రమాదాలు, అకాల మరణాలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించారు. శకాజిపురానికి చెందిన మధ్యల చెన్నయ్య, రోడ్డు ప్రమాదంలో గాయపడిన పోలేపల్లి మల్లేష్‌ను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కొప్పోలుకు చెందిన మేడి సుచిత్ర కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని పాశం గోపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తేనెపల్లి సర్పంచ్ రామాంజనేయులు, వేముల యాదయ్య, కృష్ణ గౌడ్, గంగల్ ఓంకారం, అమరవాది ఇస్తారి, అందుగుల పెద్ద వెంకటయ్య, గిరి సత్తయ్య, వెల్దండ వెంకట్ రెడ్డి, పాశం వెంకట్ రెడ్డి, అందుగుల స్వర్ణతో పాటు పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికీ సురక్షితమైన తాగునీటిని అందించాలి

### దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియ

**కొండమల్లేపల్లి, జులై 28 (జనంసాక్షి):**



ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యా ప్రమాణాలు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యమని దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన సదుపాయాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్ల వసతి ఉందా లేదా అని పరిశీలించారు.అధ్యాపక బృందం సమిష్టి కృషితో విద్యను మరింత బలోపేతం చేయాలన్నారు. గ్రామీణ విద్యార్థులు మట్టిలో మాణిక్యం లాంటి వారిని వారికి మంచి బోధన అందిస్తే ప్రభుత్వ బడులు మరింత బలోపేతం అవుతాయన్నారు. వారివెంట మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, తహసిల్దార్ నరేందర్, ఎంపిడిఓ స్వర్ణలత, మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జనార్దన్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలి

## జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ




**సంస్థాన్ నారాయణపురం. జులై 28. (జనంసాక్షి):**

మహిళల హక్కుల పరిరక్షణ, సమానత్వం ,సామాజిక న్యాయం సాధన కోసం జాతీయ మహిళా సమైక్య ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన జాతి మహిళా సమాఖ్య మండల మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివక్ష వేధింపులు, అరికట్టేందుకు మహిళలు సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని వాటి సాధన కోసం పోరాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళల ఆర్థిక సామాజిక రాజకీయ సాధికారపై సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి మహిళా సమాఖ్యను బలోపేతం చేస్తూ ప్రతి సమస్యపై ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళల ,ఉపాధి ,ఆరోగ్యం , విద్య భద్రత అంశాల్లో ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ కురుమిద్ద వినోద, గంగపురం లక్ష్మీదేవి, చిలువేరు అరుణ, రాములమ్మ, వనజ, ప్రశాంతి, అనసూయ, కలకొండ పరమేశ్వరి,సువర్ణ, వినోద, కవిత, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.




## బీబీనగర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**బీబీనగర్ (జనంసాక్షి):**

బీబీనగర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా ఆరుముళ్ల సుదర్శన్, గోస్కొండ సంజీవరావు, అధ్యక్షుడిగా బొమ్మగాని గురులింగం గౌడ్, ఉపాధ్యక్షులుగా దిగోజు నాగచారి, కాటపల్లి అంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రావిల నవీన్ కుమార్, సహాయ కార్యదర్శిగా నెల్లుట్ల బాలకృష్ణ, కోశాధికారిగా మైల సాయిరాం, కార్యవర్గ సభ్యులుగా మొరిగాడి శ్రీనివాస్ గౌడ్, నెల్లుట్ల శ్రీశైలం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పలువురు జర్నలిస్టులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారికి అండగా నిలుస్తామని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వెలికి తీసి ప్రజలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియ

**కొండమల్లేపల్లి, జులై 28 (జనంసాక్షి):**

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అమలు చేయాలని దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియ తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జలసిరి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లా డుతూ ఎల్‌నినో నేపథ్యంలో భూగర్భ జలాలను పెంచడానికి వర్షపు నీటిని సంరక్షించడానికి తెలంగాణ ప్రభుత్వం జలసిరి కార్యక్రమం చేపట్టిందని జలసిరి ప్రధాన లక్ష్యాలు ఇంకుడు గుంతలు, పంటకుంటలు బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించాలని ఆమె సూచించారు. ప్రతి గ్రామంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు నిర్వహించి జలసిరి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, ఎంపిడిఓ స్వర్ణలత, ఎంపిఓ సుధీర్ కుమార్, విద్యుత్ ఏఈ దేవోజి, ఎపిఓ రామచంద్రనాయక్, ఎపిఎం యాదయ్య, టెక్నికల్ అసిస్టెంట్ గిరి, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, సర్పంచులు రామావత్ రాజు, రామావత్ రాము, కావటి వెంకటేష్ యాదవ్ రామావత్ తులసిరాం, లక్ష్మి సర్దార్, రామావత్ సరస్వతి రవి నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.






## పురోభివృద్ధిలో పయనిస్తున్న సుధా బ్యాంక్

**సూర్యాపేట (జనంసాక్షి):**

వాటాదారులు, ఖాతాదారుల సహకారంతో పురోభివృద్ధిలో సుధా బ్యాంక్ పయనిస్తుందని సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు.జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో జరిగిన సుధా బ్యాంక్ 27వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ సహకార రంగంలో 27 సంవత్సరాలుగా అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ క్రమం తప్పకుండా వాటాదారులకు డివిడెంట్ పంపిణీ చేస్తూ పురోభివృద్ధిలో బ్యాంకు పయనిస్తుందని చెప్పారు.బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ ఎజెండా తీర్మానాలను చదివి వినిపించి వాటాదారుల ఆమోదం పొందారు.రాబోయే సంవత్సర కాలానికి బ్యాంకు సొంత భవనం ఏర్పాటు చేయాలని తీర్మానానికి వాటాదారులందరూ ఆమోదం తెలిపారు. 9 బ్రాంచీలతో బ్యాంకు పటిష్టంగా ఉందని, రాబోయే కాలంలో మరిన్ని శాఖలు ఏర్పాటు చేస్తామని మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు.మొదట చైర్మన్ నివేదికను వైస్ చైర్మన్ కక్కిరేణి శేఖర్ చదివి వినిపించారు. బ్యాంకు పనితీరును సమీక్షిస్తూ పుర ప్రముఖులు వాటాదారులు గండూరి శంకర్ ,పెద్దిరెడ్డి రాజా, ఇరిగి కోటేశ్వరి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు ఏపూరి శ్రవణ్ కుమార్, మీలా సందీప్, తోట శ్యామ్ ప్రసాద్ ,డాక్టర్ విజయలక్ష్మి ,అనంతల శారద, బానోతు సుజాత, పటేల్ నరసింహారెడ్డి ,బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులు భువనగిరి భాస్కర్, ఇరుకుల్ల చెన్నకేశవరావు వెంపటి రమణ, పొనుగోటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి




**సూర్యాపేట(జనంసాక్షి):**

రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి పదవి ఖాళీగా ఉండటం వల్ల విద్యారంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని, వెంటనే పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ బద్రబోయిన సైదులు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంతో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, ఉపాధ్యాయ నియామకాలు వంటి కీలక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఇప్పటికీ ఏకరూప దుస్తులు పంపిణీ చేయలేదన్నారు.నిరుద్యోగ యువత కోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు ప్రభుత్వ విద్యపైనే ఆధారపడి ఉన్నారని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బైరోజు మదనాచారి, నాయకులు ముత్యం నాగేంద్రబాబు, కృష్ణ, కూరాకుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.